**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం**

**వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.**



**బులెటిన్ నెం. XXXIV/30/2023**


# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 14.04.2023 (శుక్రవారం) నుండి 18.04.2023 (మంగళవారం) వరకు**


**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 36 నుండి 42 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 39 నుండి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 28 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- పిందె నుండి కాయ దశలో ఉన్న మామిడి తోటలకు నేల స్వభావం బట్టి నీటి తడులు ఇవ్వాలి.
- కూరగాయల పంటలలో నేల స్వభావం బట్టి ఉదయం లేదా సాయంత్రం సమాయంలో నీటి తడులు ఇవ్వాలి.
- ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపధ్యంలో పశువులు, గొర్రెలు మరియు మేకలను నీడలో ఉంచవలెను మరియు తగు విధంగా నీరు మరియు మేతను అందించాలి.
- అధిక ఉష్ణోగ్రతల వలన పాలలో వెన్న శాతం తగ్గకుండా ఉండుటకు పాలిచ్చు ఆవులు మరియు గేదెలకు పూత దశలో ఉన్న పశుగ్రాసాలను మేతగా వేయవలెను.
- కోళ్ళు వేడి వాతావరణాన్ని తట్టుకొనుటకు షెడ్లల్లో ఫ్యాన్లను మరియు ఫాగార్స్ ను అమర్చి షెడ్లను వరిగడ్డితో కప్పి స్ప్రింక్లర్లను అమర్చాలి. కోళ్ళు ఎక్కువ మోతాదులో తినుటకు అనుగుణంగా మెత్తటిదాణాను పెట్టి త్రాగుటకు చల్లని నీటిని అందుబాటులో ఉంచాలి.

- వేసవి దుక్కుల వలన భూమిలో నిద్రావస్థలో ఉన్న పంటలపై చీడపీడలు కలిగించే పురుగుల, తెగుళ్ళకు చెందిన వివిధ దశలు భూమిలోనుండి అవి బైటపడి అధిక ఉష్ణోగ్రతలకు చనిపోతాయి. బయదపడిన ప్యూపాలను, గుడ్లను, పక్షులు తిని నాశనం చేస్తాయి ఇలా పలువిధాల మేలు కలగడమే గాక భూమి గుల్లభారి నీటి నిల్వ శక్తి పెరుగుతుంది. అందువల్ల అప్రమత్తంగా ఉండి వేసవి జల్లులను ఆసరా చేసుకొని వేసవి దుక్కులను చేసుకోవాలి.
- పండ్ల తోటలో వేసవి కాలంలో గుంటలు తీసి ఎండకు ఎండ నివ్వాలి. దీనివలన నేలలో ఉన్న పురుగులు వాటి గుడ్లు తెగుళ్ళను కలిగించే శిలీంద్రాలు నశిస్తాయి. ఆ తర్వాత పండ్ల మొక్కలు నాటుకోవటం మంచిది.
- మట్టి నమూనాలను సేకరించి నేల లోని పోషక విలువల సమాచారం కొరకు మట్టి నమూనాలను పరిక్ష చేయించుకోగలరు.
- ప్రత్తి మోదులను పొలం నుండి తీసివేయడం ద్వారా రాబోవు వానాకాలం పంటలో గులాబి రంగు పురుగు ఉదృతిని తగ్గించవచ్చు.

**వరి**

- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.
- రాష్ట్రంలో ప్రస్తుతం వరి పంట పొట్ట దశ నుండి కోత దశలో ఉన్నది.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు నివారణకు పొట్ట దశలో ఉన్న పంటకు 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల వలన వరిలో కంకినల్లి గమనించడమైనది. నివారణకు 5 మి.లీ. డైకోఫాల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫెన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో అగ్గి తెగులు గమనించడమైనది. అగ్గి తెగులు నివారించడానికి ట్రైసైక్లోజోల్ ఎక్కువగా వాడుతున్నారు. అయితే ఒకే

శిలీంద్రనాశినిని అదే ప్రాంతాల్లో కొన్ని సంవత్సరాలపాటు వాడిన సందర్భాల్లో తెగులు కలుగజేయు శిలీంద్రం తట్టుకొనే శక్తిని సంతరించుకుంటుంది. కావున తెగుళ్ళ మరియు పురుగు మందులను మార్చి మార్చి పిచికారి చేయాలి.

- వరి పైరు చిరుపొట్ట దశలో అగ్గి తెగులు లక్షణాలు గమనించినట్లయితే ఆఖరి దఫా నత్రజని ఎరువును కొన్ని రోజులు తాత్కాలికంగా నిలిపివేయాలి. లక్షణాలు గమనించినట్లయితే పొలాన్ని ఆరబెట్టవద్దు. తద్వారా ఉధృతి అధికమయ్యే అవకాశం ఉంది.
- వరి పైరు పూతదశ నుండి గింజ పాలు పోసుకునే దశలో అగ్గితెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లయితే నివారణకు 2.5 గ్రా. ట్రైసైక్లోజోల్ + మాంకోజేబ్ లేదా 1.6 మి.లీ. ఐసోప్రోథయోలేన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నట్లయితే 1 మి.లీ. అజాక్సీస్ట్రోబిన్ + ట్రైసైక్లోజోల్ లేదా 0.4 గ్రా. టెబుకోనజోల్ + ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 75 డబ్ల్యు జి లేదా 2 మి.లీ. పికాక్సీస్ట్రోబిన్ + ట్రైసైక్లోజోల్ లేదా 1 మి.లీ. ఆజాక్సీస్ట్రోబిన్ + డైఫెన్ కొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**రబీ ఆముదము**

- ఆముదములో అక్కడక్కడ కాయ తొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 1 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పెసర మరియు మినుములు**

- తెల్లదోమ నివారణకు 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేనియెడల పల్లాకు తెగులు వ్యాప్తి చెందును.
- బూడిద తెగులు నివారణకు 0.5 గ్రా. మైక్లోబుటానిల్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

- కాయ తొలిచే పురుగు (శనగపచ్చ మరియు మారుక మచ్చల పురుగు) ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే 0.2 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**నువ్వులు**

- బూడిద తెగులు నివారణకు 1 గ్రా. మైక్లోబుటానిల్ లేదా 3 గ్రా. నీటిలో కరిగే గంధకము మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నువ్వుల పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు, 1 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నువ్వుల పంటలో ఆకుగూడు మరియు కాయతొలుచు పురుగు నివారణకు, 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**టమాట**

- టమాటలో పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చ పురుగు మరియు సూది పురుగుల ఉధృతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి. అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి. ఈ పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వంగ**

- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

## ఉల్లి

- తామరపురుగులు మరియు నీలి ఆకుమచ్చ తెగులు రాకుండా 2 మి.లీ. ఫిప్రోనిల్ + 2.5 గ్రా. మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి 8-10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

## బెండ

- బెండలో తెల్లదోమ నివారణకు 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేనియెడల పల్లాకు తెగులు వ్యాప్తి చెందును.

## మామిడి

- మామిడిలో పండు ఈగ నివారణకు పిందె దశ నుండే పండు ఈగ ఆకర్షక బుట్టలు (డార్స్ ల్యూర్) ఎకరానికి 08-10 చొప్పున అమర్చుకోవాలి.
- మామిడిలో మంగు నివారణకు 2 గ్రా. కార్బెండజిం + మాంకోజేబ్ మిశ్రమ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మందుల పిచికారికి పవర్ స్ప్రెయర్ వాడినట్లయితే మందుల మోతాదు రెట్టింపు చేసి నీటి పరిమాణమును సగానికి తగ్గించి పిచికారి చేయాలి.

## పశుగ్రాస పంటలు

- నీటి వసతి గల ప్రాంతాలలో పచ్చిమేత కొరకు పశుగ్రాస పంటలుగా జొన్న మరియు మొక్కజొన్న పంటలను వేసుకోవచ్చును, తక్కువ నీటి వసతి గల ప్రాంతాలలో పశుగ్రాస పంటలుగా సజ్జ మరియు బొబ్బర్ల పంటలను వేసుకోవచ్చును.

## కోళ్ళు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో అమ్మతల్లి మరియు కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు టీకాలు వేయించాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు గొర్రెలు మరియు మేకలలో నట్టలు సోకుటకు అనుకూలం వీటి నివారణకు నివారణకు నట్టల నివారణ మందును త్రాగించవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

-----------------------------------------------------------------

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIV/30/2023**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

**FROM DATE: 14.04.2023(Friday) TO 18.04.2023 (Tuesday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between $36^0$C to $42^0$C and $19^0$C to $27^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at isolated places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between $39^0$C to $44^0$C and $22^0$C to $28^0$C respectively.

## Weather based Agromet Advisories

- Irrigate the orchards during fruit set and development stage based on the soil type.
- Irrigate the vegetable crops during morning or evening hours based on the soil type.
- In view of high maximum temperature forecast, keep the Animals, Sheep and Goat under shade.
- Feed the livestock with green fodder to increase the fat content in the milk during the high maximum temperature.
- Protect the poultry birds by arranging fans and foggers in sheds, cover the sheds with paddy straw and arrange sprinklers. Feed with wet mash to increase the feed intake and provide cool water for drinking.
- Farmers are advised to take up summer ploughing. Due to ploughing larvae and pupae exposed to sunlight and destroys the pest and also increases the water holding capacity of the soil.
- Dig the pits for planting of Orchards and expose the pits to the sunlight it destroys the pest and disease inoculums present in the soil.
- Collect and test the soil sample for the soil nutrient status.
- Remove cotton stalks from the field it reduces the incidence of Pink Boll Worm in cotton during next Kharif season.

### Rice

- Farmers are advised to keep the paddy field bunds clean, in order to avoid Stem Borer and Blast disease during the crop season as the weeds act as alternate hosts.
- In the state rice crop is from Boot Leaf to Grain Hardening stage.
- Farmers are advised to spray Chlorantriniliprole @ 0.3 ml or Tetraniliprole @ 0.5 ml per liter of water at booting stage.
- Prevailing high temperatures are congenial for the incidence of Panicle Mite in rice. To control, spray Dicofol @ 5 ml or Spiromesifen @ 1 ml per liter of water.
- Farmers are advised not to use Tricyclazole continuously to control blast. Asked to rotate use some other chemicals.
- If blast is observed during booting stage advised not to apply final dose of nitrogen fertilizer.
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice. Monitor the incidence of the disease, spray Tricyclazole + Mancozeb @ 2.5 g or Isoprothiolane @ 1.6 ml or Kasugamycin @ 2.5 ml per litre of water. If incidence is severe Azoxystrobin + Tricyclazole @

1 ml or Tebuconazole + Trifloxystrobin @ 0.4 g or Picoxystrobin + Tricyclazole @ 2 ml or Azoxystrobin + Difenoconazole @ 1 ml per liter of water.

**Rabi Castor**

- Prevailing weather conditions are congenial for the incidence of Capsule Borer in Castro. To control, spray Profenophos @ 2 ml or Novaluron @ 1 ml per liter of water.

**Greengram and Blackgram**

- To control white fly, spray Monocrotophos @ 1.6 ml or Acephate @ 1.5 g per liter of water otherwise they will spread the Yellow Vein Mosaic Virus.
- To control Powdery Mildew, spray Myclobutanil @ 0.5g or Carbendazim @ 1 g per liter of water twice at 10-15 days interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Maruca and Pod Borers. Monitor the incidence if the incidence is severe, to control spray Flubendiamide @ 0.2 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.

**Sesamum**

- To control Powdery Mildew, spray Myclobutanil @ 1g or Wettable Sulphur @ 3 g per liter of water.
- Incidence of sucking pest is noticed in Sesamum. To control, spray Acephate @ 1 g per liter of water.
- To control Leaf Webber and Capsule Borer in Sesamum, spray Profenophos @ 2 ml or Monocrotophos @ 1.6 ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water.

**Tomato**

- Arrange 10 pheromone traps per acre to monitor the incidence of Spodoptera, Helicoverpa and Pin Worm. As a preventive measure during initial stage spray Azadirachtin 10000 PPM @ 3 ml per liter of water. If incidence is more spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.

**Brinjal**

- To control shoot and fruit borer install 10-15 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

**Onion**

- To avoid the incidence of Thrips and Purple Blotch spray Fipronil @ 2 ml + Mancozeb @ 2.5g per liter of water twice at 8-10 days interval.

**Bhendi**

- To control white fly in Bhendi, spray Monocrotophos @ 1.6 ml or Acephate @ 1.5 g per liter of water otherwise they will spread the Yellow Vein Mosaic Virus.

**Mango**

- To control fruit fly in mango, install and erect 08-10 pheromone traps per acre at marble size fruit development stage.
- To control Mangu in Mango, spray Carbendazim + Mancozeb @ 2 g per liter of water.
- If power sprayers are used for spraying of pesticides double the dose of the pesticides and reduce the water quantity by 50%.

## Fodder Crops

- Take up sowing of fodder Jowar and Fodder Maize for green fodder where ever sufficient water is available and Fodder Bajra and Fodder Cowpea in less water available areas.

## Poultry

- Prevailing weather conditions are congenial for the occurrence of Ranikhet disease in poultry. To prevent the diseases, vaccinate the birds.

## Livestock

- Prevailing weather conditions are congenial for the occurrence of warms in Sheep and Goat. To control, advised to Deworming the Sheep and Goat.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**